01ATP24F_01ATP24F.qxd 24-03-2024 PM 11:06 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

సోమవారం 25 మార్చి 2024 పేజీలు : 04

వీరాంజనేయులు విజయం తథ్యం

❖ 2019 కంటే ఎక్కువ మెజార్టీతో గెలుస్తాం

❖ వీరాంజనేయులును పార్టీనే ఎంపిక చేసింది

❖ తనపై ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసం

❖ అసమ్మతిని చల్లార్చేందుకు పార్టీ పెద్దలు ప్రయత్నిస్తున్నారు

❖ జగన్, చంద్రబాబు మధ్యే ఎన్నికల కురుక్షేత్రం

❖ మళ్లీ వైసిపి ప్రభుత్వం రావడం ఖాయం

❖ ఈ ఎన్నికల్లో అభ్యర్థులను చూసి ఓట్లు వేయరు..సిఎం జగన్‌ను చూసే ప్రజలు ఓట్లు వేస్తారు

❖ రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి వెల్లడి

అనంతపురం, మార్చి 24 ప్రభాతవార్త బ్యూరో

వచ్చే ఎన్నికల్లో శింగనమల శాసనసభ స్థానం నుండి వైసిపి అభ్యర్థి వీరాంజనేయులు అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తాడు, దళిత వాడల్లో పుట్టిపెరిగాడు, పోస్టుగ్రాడ్యుయేషన్ చదివారు, సామాజికంగా పేదలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏవి వాటిని ఎలా పరిష్కరించాలన్నది వీరాంజనేయులుకు తెలుసు. అందుకే పట్టణాల్లో పుట్టి పెరిగి ప్రజా సమస్యలపై ఏనాడు పోరాడని టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ కంటే వైసిపి అభ్యర్థి వీరాంజనేయులు ఎంతో బెటర్ అని ఈ ఎన్నికల్లో శింగనమల స్థానం వైసిపి ఖాతాలో పడడం ఖాయమని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం తథ్యమని రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ప్రభాతవార్త ప్రతినిధితో ఆయన మాట్లాడారు. పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

ప్రశ్న : నియోజకవర్గంలో వైసిపి పార్టీ పరిస్థితి ఎలా వుంది ?

జవాబు : 2019 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి సిఎంగా చూడాలని ప్రజలు ఆశించి 47 వేల ఓట్ల పైచిలుకుతో శింగనమల నుండి వైసిపి తరుపున ఎమ్మెల్యేగా జొన్నలగడ్డ పద్మావతిని గెలిపించారు. ప్రజాతీర్పుతో వారికి ఎంతో మేలు చేయాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో 94 శాతం మందికి వివిధ పథకాల ద్వారా లబ్ది పొందేటట్లు చేశారు. దాదాపు 4 వేల కోట్ల రూపాయలు ప్రత్యక్షంగా, పరోక్షంగా నియోజకవర్గం ప్రజలకు అందించి సామాన్య, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతికి పాటుపడ్డారు. శింగనమల చెరువు లోకలైజేషన్, 45 చెరువులకు నీరు అందించడం లాంటి పనులు చేసి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. అందుకే ఈ ఎన్నికల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సిఎంగా చూడాలని ప్రజలు భావిస్తున్నారని అందుకే 2019 మెజార్టీ కంటే ఇంకా ఎక్కువ వస్తుందన్నారు. జగనన్నను నమ్మి గత ఎన్నికల్లో 47 వేల మెజార్టీ వచ్చిందని జగనన్న ఎన్నో పనులు చేసిన తరువాత ఆ మెజార్టీ ఇంకా ఎందుకు పెరగదని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రశ్న : నియోజకవర్గంలో ప్రజల నుండి స్పందన ఎలా ఉంది ?

జవాబు : ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్లెల్లో తిరుగుతుంటే ఎక్కడ చూసినా ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోంది. వైసిపి ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్దిదారుల కళ్లల్లో ఆనందం కనిపిస్తోంది. మళ్లీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని వారి చూపులు, వారి ఆత్మీయతలో ఎక్కడ చూసిని కనిపిస్తోంది.

ప్రశ్న : ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి టికెట్ ఇవ్వకపోవడంపై మీ కామెంట్ ?

మిగతా 4లో...

అధికార పార్టీ బరితెగింపులపై దృష్టి పెట్టండి

❖ ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తెలుసుకోండి ❖ ఎక్కడ ఏ చిన్నతప్పుఉన్నా అధికారులకు ఫిర్యాదు చేయండి

❖ ఇక నుంచి ప్రచారాన్ని వేగవంతం చేద్దాం ❖ పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు

కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో మాట్లాడుతున్న పరిటాల సునీత

అనంతపురం, మార్చి 24 ప్రభాతవార్త బ్యూరో

ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకుల బరితెగింపు కనిపిస్తే వెంటనే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గ తెదేపా కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులతో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో సమావేశమచయ్యారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇకనుంచి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రచారకార్యక్రమానికి మనకు చాలా సమయం దొరికిందని, ఇక ప్రతిఒక్కరూ క్షేత్రస్థాయిలో ఉండి ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా బాబు సూపర్-6, శంఖారావం తదితర కార్యక్రమాల నిర్వహణ గురించి కొన్ని సూచనలు చేశారు. ఎక్కడ ప్రచారం నిర్వహించినా ఖచ్చితంగా స్థానికంగా ఉన్న ఎన్నికల అధికారి నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. అలాగే ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలన్నారు. ఆన్‌లైన్ సోర్టల్ వివరాల గురించి కూడా సునీత వివరించారు. ప్రచారంలో ఎన్నికల కమిషన్ సూచించిన నియమాలను మనం ఖచ్చితంగా పాటించాలన్నారు. అదే సమయంలో అధికార పార్టీ నాయకులు చేసే కార్యక్రమాలపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా అధికారులు ప్రభుత్వ సిబ్బంది ఎవరైనా వైసీపీ తరపున ప్రచారంలో పాల్గొంటే వాటి గురించి ఆధారాలతో ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని.. ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఎక్కడైనా వాలంటీర్లు ప్రచార కార్యక్రమంలో పాల్గొంటే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. ఇకనుంచి ప్రతి నిమిషం మనకు చాలా ముఖ్యమైనదని, ఎవరూ నిర్లక్ష్యంగా ఉండవద్దని సునీత సూచించారు.

గతంలో మాదిరిగా అభివృద్ధి కావాలంటే

రాయదుర్గంలో పసుపు జెండా ఎగరవేయాలి

ప్రజలకు అభివాదం చేస్తున్న మాజీ మంత్రి కాలవ,

గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

డి.హీరేహాళ్, మార్చి 24 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గంలో గత తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి జరిగిన విధంగా మరోసారి అలాంటి అభివృద్ధి జరగాలంటే రాయదుర్గం పసుపు జెండా ఎగరవేయాలని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం డి.హీరేహాళ్ మండల పరిధిలోని పులకుర్తి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ముందుగా గ్రామంలో ప్రజలు, నాయకులు కాలవ శ్రీనివాసులకు పూలవర్షం కురిపించి ఘనంగా స్వాగతం ఫలికారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందరి ఆనందం, అభిమానం చూస్తుంటే ఈ ఎన్నికల్లో 50వేల మెజార్టీతో గెలుస్తానన్న నమ్మకం కలుగుతోందన్నారు. ఈ గెలుపు ఎలా ఉండాలంటే భవిష్యత్తు ఎన్నికల్లో మనకు ఎవరైనా పోటీ పడాలంటే గజగజ వణికే పరిస్థితి రావాల న్నారు. రాయదుర్గం అంటేనే తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని, ఇక్కడ ఎవరూ నిలబడిన తెలుగుదేశంపార్టీ గెలుపును ఎవరూ ఆపలేరన్న ఒక భావన ఇప్పటికే రాష్ట్రమంతా వినిపిస్తోందన్నారు. రాయదుర్గం నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఆదరిస్తున్నారని, ఆశీర్వదిస్తు న్నారని మన జాతీయ నాయకుడు నారా లోకేష్‌బాబు అన్నారన్నారు. గతంలో రాయదుర్గంలో అనేక మంది ఎమ్మెల్యేలుగా గెలిచినా ఎవరూ చేయలేని అభివృద్ధి 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ వేల కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంకు రూ.4500కోట్ల తీసుకువచ్చి రాయదుర్గం రూపు రేఖలను మార్చామన్నారు. లక్ష ఎకరాలకు సాగునీరు అందివే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఉంతకల్లు-నేమకల్లు మధ్యలో ఐదు టిఎంసీలతో డ్యాంకు ప్రతిపాదన చేశామన్నారు. ఈ డ్యాం వస్తే రాయదుర్గం నియోజకవర్గం సస్యశ్యామలమౌ తుందన్నారు. రైతులు బాగుపడాలన్న, రైతులు బాగా పంటలు పండిచాలన్న నీరు అవసరమని, ఆ నీరు తీసుకువస్తే రైతులు పొలాల్లో బంగారం పండి స్తారని కావున లక్ష ఎకరాలకు సాగునీరు అందివే కార్యక్రమానికి ప్రాణాలిక రూపొందించామన్నారు. జీడిపల్లి-భైరవాణి తిప్ప ప్రాజెక్టు కు కాలువను కూడా తవ్వామన్నారు. కానీ దురదృష్టం కొద్ది అధికారం కోల్పో యామని, వైసీపీ ప్రభుత్వం ఏర్పడిందని కానీ ప్రతినాదన సంబందించిన పేపర్లను కూడా తిరిగివేసిన పాపాన పోలేదన్నారు. వైసీపీ అవినీతి, అసమర్థ ప్రభు త్వం రైతు ద్రోహ ప్రభుత్వం ఏమీ చేయలేని స్థితిలో ఉండిపోయిం దన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే బీసీ, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరుగుతుందని, అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింద న్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం పీటన్నింటిని సంక్షేమ పథ కాలను ఆపివేశా రన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి ద్వారా కుటుంబంలో ఉన్న ఒక్కరికి రూ.15వేలు ఇస్తున్నాడని, కానీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, 18 సంవత్సరాలు నిండిని ప్రతి మహిళలకు నెలకు రూ.1500, బీసీలకు రూ.4వేలు ఫెన్షన్, రైతులకు సంవత్సరానికి రూ.20వేలు అందిస్తారన్నారు. ఇలాంటిపథకాలు అమలు కావాలన్న చంద్రబాబు ముఖ్యమంత్రి కాక తప్పదన్నారు. రాష్ట్రం బాగు పడాలంటే, అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీ నర్ హనుమంతరెడ్డి, ఎంపిటిసిలు మొండి మల్లికార్జున, గంగాధర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్టపర్తి ప్రశాంతతను కాపాడండి

- మాజీ మంత్రి పల్లె

సమావేశంలో మాట్లాడుతున్న పల్లె

కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పల్లె

ఓబుళదేవరచెరువు, మార్చి 24, ప్రభాతవార్త

పపంచ మానవాళికి శాంతి సందేశాన్ని బోధించిన సత్యసాయిబాబా నడయాడిన ప్రశాంతి నిలయం యొక్క విశిష్టతను కాపాడాలని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని దాదిరెడ్డిపల్లి, పెద్దగుట్టపల్లిలో వైకాపాకు చెందిన 106 కుటుంబాలు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ పత్తి చంద్రశేఖర్ సమక్షంలో టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు, టిడిపి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి, పూలు వర్షం కురిపిస్తూ అపూర్వస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పల్లె రఘునాథరెడ్డి మాట్లాడు తూ... జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా అధికారంలోకి వస్తే యువతకు 2.50 లక్షల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి మటన్‌మార్కెట్, సూపర్ మార్కెట్, వాలంటీర్, పెట్రోల్ బంకుల్లో మాత్రమే ఉద్యోగాలు ఇచ్చాడని యద్దేవా చేశాడు. ప్రధాన్యత కల్గిన డాక్టర్లు, ఇంజనీర్లు, టీచర్లు, ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. మధ్యపాన నిషేదం చేసి 2024 ఎన్నికలకు వెళతానని చెప్పాడన్నారు. మధ్యపాన నిషేదం అమలు చేయకపోగా ప్రాణాలు హరించే కొత్తకొత్త జే రకం బ్రాండ్లు బూమ్‌బూమ్, ప్రసిడెంట్ మెడల్, స్పెషల్ స్టేటష్ లాంటి బ్రాండ్లు ప్రవేశపెట్టాడన్నారు. ఏపి రాజధాని అమరావతికి అనూకలంగా మాట్లాడి దాన్ని నిర్మించకపోగా మూడు రాజధానులు కట్టడం ఇలాంటి దద్దమ్మకు సాధ్యమా అన్నారు. రాజధానికి కోసం భూములు ఇచ్చిన రైతులపై అట్రాసిటీ కేసులు నమోదు చేసి వారి ఉసురు కొట్టుకున్నాడన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలతో పాటు తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలకు నరకం అంటే ఎమిటో చూపించాడన్నారు. జగన్ చిన్నానను చంపి 5 సంవత్సరాలు అవుతున్నా ఇంత వరకూ ఆ కేసు సంగతీ అతీ గతి లేదన్నారు. అంతే కాకుండా ఆ కేసులో ప్రమేయం ఉన్న వ్యక్తులకు రక్షణ కల్పించి అండగా ఉన్న వ్యక్తి జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. సొంత తల్లి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి ప్రజలకు న్యాయం చేస్తాడాఅన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఉద్యోగులకు ఒకటవ తారీఖునే జీతాలు చెల్లిస్తుంటే 15వ తేదీ వరకూ జీతాలు చెల్లించలేని పరిస్థితులు రాష్ట్రంలో దాపురించాయన్నారు. రూ 12 లక్షలు కోట్లు అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిన శరగోపం పెట్టాడన్నారు. రైతు సంక్షేమం పేరిట అధికారంలోకి వచ్చిన వ్యక్తి రైతు సంక్షేమానికి చేసింది శూన్యం అన్నారు. ఇన్‌పుట్ సబ్సీడీ, ఇన్‌సూరెన్స్, డ్రిప్పు, స్పింకర్లు, రైతు రథాలు, మందులు, ఎరువులు ఎమైనా ఇచ్చాడా అన్నారు. రాష్ట్రంలో 3500 మంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఇసుక, మద్యం మాఫియా, ల్యాండ్ మాఫియా, మైనింగ్ మాఫియాతో వేలకోట్లు ప్రజాధనాన్ని దోచుకున్నాడన్నారు. 25వేల కిలోల డ్రగ్స్ పట్టుబడ్డాయన్నారు. డ్రగ్స్ రాజధానిగా విశాఖ మారిందన్నారు. 30 సంవత్సరాలు నియోజకవర్గ ప్రజల కోసం కష్టపడుతున్నాన్నారు. ఎటువంటి కష్టం జరిగిగా బంధువులు, స్నేహితులు రాకపోయినా తాను వెళ్లి కష్టాల్లో పాలుపంచుకుంటున్నానన్నారు. నియోజకవర్గంలో తన హయంలో తారురోడ్డు, సిమెంట్ రోడ్లు, అసుపత్రి భవనాలు, సబ్ స్టేషన్‌లు, ఇతర కార్యాలయాలు ఏర్పాటు చేయించానన్నారు. అంతా తన హయాంలో అభివృద్ధి జరిగిందన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఎక్కడ చూసినా అతనికి వ్యాపారులు, బిల్డర్లు బయపడుతూ ఇరత రాష్ట్రాలకు పరుగులు పెట్టారన్నారు. ఎప్పుడెప్పుడు ఎన్నికల వస్తాయా శ్రీధర్‌రెడ్డిని ఇంటికి పంపాలని అని ఎదురు చూస్తున్నారని ఆరోపించారు. మహాకూటమి పార్టీదే అంతిమ విజయం అన్నారు. అనంతరం పార్టీలోకి చేరిన వారికి కండువా వేసి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజేపి కన్వీనర్లు జయచంద్ర, ఈశ్వర్, రంగారెడ్డి మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, సర్పంచ్ దారా లక్ష్మిదేవమ్మ, శంకర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, రాష్ట్ర బిసి సెల్ అంజినప్ప, రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్, టిడిపి నాయకులు రమణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చౌట కిష్టప్ప, బోనాల బాలకృష్ణ, బోనాల రామాంజినేయులు, దారా నాగేంద్ర, చాకివేల శ్రీనివాసులు, యర్రగుంట్ల బాబురెడ్డి, మాజీ డీలర్ ఈశ్వర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, కుమ్మర రెడ్డెప్ప, నిజాం, పీట్ల సుధాకర్, మస్తానమ్మ, అఖలా, పాలమ్మ, గంటా శ్రీనివాసులు, పీట్ల మనోహర్, ఇర్షాద్, షానవాజ్, గంగాధర్, ఇడగొట్టు ఆంజనేయులు, జయచంద్రారెడ్డి, కొండే ఈశ్వరయ్య, బడిశం రామాంజినేయులు, ఓబుళరెడ్డి, మండోజి ఆరీఫ్‌ఖాన్, జనసేన దివాకర్‌రెడ్డి, కొండబోయిన సతీష్, సిసి టివి శంకర్, బిజేపి నాగప్పతో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతి చెందిన వ్యక్తి బతికున్నాడని సిఐ ప్రక్కదారి పట్టించారు

- మృతదేహంతో పోలీస్ స్టేషన్ ఎదుట బంధువుల ఆందోళన

అర్బన్ పోలీస్ స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై మృతదేహంతో ఆందోళన నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:

శనివారం మధ్యాహ్నం పుట్టపర్తి పట్టణంలోని ప్రైమరీ పాఠశాల వద్ద అనుకోకుండా జరిగిన ప్రమాదంలో మృతి చెందిన దామోదర్ నాయుడు అక్కడికక్కడే మృతి చెందగా, పుట్టపర్తి అర్బన్ సిఐ కొండారెడ్డి బంధుప్రీతి చూపుతూ మృతి చెందిన వ్యక్తి బ్రతికేఉన్నాడని, బెంగుళూరుకు తీసుకెళ్ళాలని తమను ప్రక్కదారి పట్టించారని ఆరోపిస్తూ మృతుడి బంధువులు ఆదివారం అర్బన్ పోలీస్ స్టేషన్ ఎదుట మృతదేహంతో ఆందోళన నిర్వహించారు. మృతదేహానికి ఆదివారం ఉదయం పెనుకొండలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం నేరుగా పుట్టపర్తి చేరుకొని అర్బన్ పోలీస్ స్టేషన్ ఎదుట రహదారిపై మృతదేహాన్ని ఉంచి మృతుడి బంధవులు, సోదరులు, స్నేహితులు పెద్ద ఎత్తున తరలివచ్చి బైఠాయించడంతో దాదాపు 3 గంటల పాటు ట్రాఫిక్ స్తంభించి పోయింది. అర్బన్‌సిఐ మిగతా 3 లో...

ప్రజలే మా బలం....బలగం..!

యాడికి కాలువకు, రాయల'చెరువు'కు హారతిచ్చి గంగను ఆహ్వానించిన కేతిరెడ్డి

❖ అందరినోటా కేతిరెడ్డి గెలవాలి..తాడిపత్రి మురవాలి..!

❖ మీతోనే నేను...నాతోనే మీరు అంటున్న పెద్దారెడ్డి..!

❖ మరోసారి ఆశీర్వదించండంటున్న వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి..!

తాడిపత్రి, మార్చి24, ప్రభాతవార్త

నియోజకవర్గంలో ప్రతి ఇంటికి దాదాపు నాలుగు సంక్షేమ పథకాలు అందాయని, ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తాడిపత్రి సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొంటున్నారు. ఎన్నికల వేళ తప్ప ప్రజల చెంతకు వెళ్లని తన ప్రత్యర్థులను ఓడించడం తనకు నల్లేరు మీద నడకేనంటున్న వైసీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి 'ప్రభాతవార్త'తో పలు అంశాలపై స్పందించారు. ప్రస్తుతం జరగనున్న సాధారణ ఎన్నికల్లో తన గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్న పెద్దారెడ్డి మనోభావాలు ఆయన మాటల్లోనే..!

వివరాలు 4లో...

ఏపిని మాదకద్రవ్యాలకు కేంద్రంగా మార్చిన జగన్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మార్చి 24, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల కేంద్ర బిందువుగా ముఖ్యమంత్రి జగన్ మార్చేశారని నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు.

ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో యువతను డ్రగ్స్, గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చివేశారన్నారు. వీరభద్రారావుకు చెందిన స్మృప్పు కంపెనీలో రూ 20 వేల కోట్లు విలువైన నార్కోటిక్స్ మత్తుపదార్థాలు పట్టుబడితే సిబిఐ అధికారులు తనిఖీ చేస్తుండంగా స్థానిక పోలీసులు అడ్డుకోవడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ప్రభుత్వంలోని కొందరి పెద్దల హస్తం ఉండడంతోనే అడ్డుకున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చాక ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకంజ వేస్తున్నారని ప్రభుత్వ అధికారులను సూటిగా ప్రశ్నించారు. కోడ్ అమలో వచ్చాక అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒక్కటేనన్న విషయాన్ని అధికారులు గుర్తించుకోవాలన్నారు.

కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోని పక్షంలో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. కదిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థికి ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందు సెక్యూరిటీ నియమించారని కోడ్ అమల్లోకి వచ్చాక అభ్యర్థిని కేటాయించిన సెక్యూరిటీని ఎందుకు తొలగించలేదని పోలీసు అధికారులను ప్రశ్నించారు. ఈ విషయంపై న్యాయ స్థానాన్ని ఆశ్రయించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు చెన్నకేశవులు మోపూరి శెట్టి చంద్రశేఖర్, శంకర, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 24-03-2024 PM 10:45 Page 1

కమనీయం..స్వామివారి కళ్యాణోత్సవం

- హాజరైన భక్తజనం - నేడు బ్రహ్మరథోత్సవం

చిలమత్తూరు, మార్చి 24 ప్రభాతవార్త

స్వామివారి కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



స్వామివారికి మంగళహారతి ఇస్తున్న దృశ్యం

కనుమ భూనీల సమేత శ్రీలక్ష్మీనర సింహ స్వామి బ్రహ్మో త్సవాల్లో బ.ా ం ం ా చిలమత్తూరులోని శ్రీలక్ష్మీనరసింహ స్వా మి కళ్యాణోత్సవం కమనీయంగా సాగిం ది. వేదమంత్రాల నడుమ అభిజిత్ ముహూర్తంలో శ్రీదే వి, భూదేవి సమేత శ్రీనరసింహస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. కళ్యాణా నికి సేవకర్తలుగా కరే కుమార్ దంపతులు వ్యవహరించా రు. హాజరైన భక్తులకు ఆల య కమిటీవారు తీర్థప్రసాదా లతో పాటు భోజన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. నేడు జరగనున్న బ్రహ్మరథోత్సవానికి మండల వ్యాప్తంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ వారు తెలిపారు.

వ్యక్తి దారుణహత్య

చిలమత్తూరు, మార్చి 24 ప్రభాతవార్త

హత్యకు గురైన వెంకటేష్

కర్ణాటక బాగేపల్లి టిబి క్రాస్ వద్ద శనివారం రాత్రి గుర్తుతెలి యని వ్యక్తులు చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి గ్రామాని కి చెందిన వెంకటేష్ అనే వ్యక్తిని గొంతుకోసి దారుణంగా హత్య చేసి పరారయ్యారు. ఉదయం ఆ ప్రాంతవాసులు రక్తపు మడుగులో వున్న వ్యక్తిని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాగేపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పరారైన దుండగుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

ఆర్టీసి బస్సు బోల్తా

-పలువురికి గాయాలు

చిలమత్తూరు. మార్చి 24 ప్రభాతవార్త

బస్సు బోల్తాపడిన దృశ్యం

మండలంలోని 44వ జాతీయ రహదారి కోడూరు తోపు వద్ద ఆర్టీసి బస్సు బోల్తా పడిన సంఘం ఆదివారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు 5 మంది ప్రయాణీకులు గాయపడగా వారిని మెరుగైన వైద్యం కోసం బెంగుళూరుకు తరలించారు. అనంతపురం వైపు వెళుతున్న బస్సు కోడూరు తోపు వద్దకు రాగానే అదుపుతప్పి బోల్తాపడినట్లు స్థానికులు చెబుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

7 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

లేపాక్షి, మార్చి 24 ప్రభాతవార్త

మండలంలోని కుర్లపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న వారిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి పేకాట ఆడుతున్న 7 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 13,300 రూపాయల నగదుతో పాటు మూడు మోటర్‌సైకిళ్లు, ఒక కారును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

టీబిపై ప్రోగ్రాం ఆఫీసర్ రాజేష్‌కుమార్ అవగాహన కార్యక్రమం

టీబిపై ప్రోగ్రాం ఆఫీసర్ రాజేష్‌కుమార్ ప్రచారం

బ్రహ్మసముద్రం మార్చి 24 ప్రభాతవార్త,

బ్రహ్మసముద్రం డాక్టర్ రాజేష్ కుమార్ ఈ రోజు టీబీ ప్రతిజ్ఞ చేయించారు అనంతరం మాట్లాడు తూ టీబీ వ్యాధి అన్ని వయసు ల వారికి వచ్చు జబ్బుఅని మానవులు జీవనశైలిని అలవర్చుకొని ఎవరికైనా లక్షణాలువున్నా యడల తొలిదశలోనే గళ్ళపరిక్షలు చేయించుకొని 6నెలల మందులు వాడాలని ఫోషణ్ అభియాన్ క్రింద రూ 3000 ఫోషకాహార కిట్‌లను సద్వినియోగం చేసుకొని త్వరలోనే టీబీ ఓడిపోతుంది దేశ ం గెలిచి తీరుతుందని అన్నారు.అనంతరం డాక్టర్ అల్తాఫ్ మాట్లాడుతూ సమాజంలో టీబిపట్ల వివక్షను విడనాడాలని అన్నారు.

నాగిరెడ్డిపల్లిలో పోలీస్ ఫికెట్ ఏర్పాటు చేసిన యస్ఐ పరశురాముడు

బ్రహ్మసముద్రం మార్చి 24 ప్రభాతవార్త,

నాగిరెడ్డిపల్లిలో పోలీస్ ఫికెట్ దృశ్యం

మండంలోని నాగిరెడ్డిపల్లిలో పోలీస్ ఫికేట్‌ను ఏర్పాటు చేసిన యస్ఐ పరశురాముడు మండంలో సమస్యాత్మకగ్రామంగావున్న నాగిరెడ్డి పల్లి ఎన్నికలదృష్ట్య ఎలాంటి అవాం చనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ ఫీకెట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మండంలోని పోలేపల్లిలో 3 ట్రాక్టర్‌లతో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌లను పట్టుకొని తహశీల్దార్ వారికి అప్పగించినట్లు యస్ఐ తెలిపారు.

అవోపా నూతన కమిటీ ఎన్నిక

హిందూపురం టౌన్, మార్చి 24 ప్రభాతవార్త

ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

పట్టణంలోని లేపాక్షి రోడ్డులో వెలసిన శ్రీఅష్టలక్ష్మీ ఆలయంలో ఆదివారం అవోపా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. కమిటీ నూతన అధ్యక్షునిగా ద్వారకనాథ్, ఉపాధ్యక్షునిగా వెంకటేష్‌ప్రసాద్, కార్యదర్శిగా శ్రీనివాసమూర్తి, జాయింట్ సెక్రటరీగా నాగరాజు, ట్రెజరర్‌గా నాగరాజు, తదితరులను ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

క్రీడాకారులకు సన్మానం

హిందూపురం టౌన్, మార్చి 24 ప్రభాతవార్త

క్రీడాకారులతో అసోసియేషన్ సభ్యులు

పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఫుట్‌బాల్ క్రీడాకారులకు ఫుట్‌బాల్ అసోసియేషన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది ఫుట్‌బాల్ అసోసియేషన్ ఏర్పడిన అనంతరం వివిధ స్థాయిల్లో ఫుట్‌బాల్ క్రీడాకారులు ఉత్తమ ఫలితాలు కనబర్చడం జరిగిందని ఈ ఫలితాల్లో జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులను, శిక్షకులను, తల్లిదండ్రులను అభినందిస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఇర్షాద్‌అలీ, శేఖర్, మహమ్మద్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

18 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

- ద్విచక్రవాహనాలు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న వాహనాలు

హిందూపురం టౌన్, మార్చి 24 ప్రభాతవార్త

హిందూపురం రూరల్ మండలం మలుగూరు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు అప్‌డేట్ పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించి 18 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 68,300 రూపాయల నగదు, 13 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు అప్‌డేట్ సిఐ తెలిపారు.

మహర్షి వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు విరాళం....

విరాళం అందిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు ఇతర సభ్యులు

డి.హీరేహాళ్, మార్చి 24 ప్రభాతవార్త:

మహర్షి వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరుపున అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప విరాళం వితరణ చేశారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్‌టి.సిద్దప్ప, ఉపాద్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప ఇతర సభ్యులతో కలిసి బొమ్మనహాళ్ మండలంలోని కొలగనహాళ్లి వాల్మీకి కమిటి సభ్యులకు విరాళం అందించారు. కొలగనహాళ్లికి చెందిన వాల్మీకి కమిటి సభ్యులు బి.లాలుస్వామి, బి.ధనుంజయ, బి.ప్రభాకర్, బి.దేవేంద్ర, బి.చిన్నగోవిందు, బి.నాగరాజు తదితరులు వాల్మీకి సంఘం అధ్యక్షులు కలుసుకొని గ్రామంలో ప్రతిష్ట చేయతలపెట్టిన మహర్షి వాల్మీకి విగ్రహం విషయమై వివరించడం జరిగింది. అందుకు సమ్మతించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు వాల్మీకి సంక్షేమ సేవా సమితి కార్యదర్శి, ఉపాద్యక్షులు తర సభ్యులతో చర్చించి రూ.10,100 వితరణ చేశారు. విరాళం అందుకున్న ఆ కమిటి సభ్యులు మాట్లాడుతూ తమ కమిటి సభ్యులందరం విషయం తెలిపి వాల్మీకి విగ్రహం ప్రతిష్టాపనకు విరాళం అడిగిన తక్షణం లేదనకుండా విరాళం అందించిన ఆయన వ్యక్తిత్వానికి రుణపడి ఉంటామని వారు తెలిపారు. తాను కష్టపడి సంపాదించిన సొమ్ములో తమ సేవా కార్యక్రమాలకు కుల మత రాజకీయ పార్టీలకతీతంగా విరాళాలు అందించి అన్ని సామాజిక వర్గాల నుండి మన్ననలు అందుకుంటున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కి వారఉు కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

సివిఆర్ క్యాలెండర్ విష్కరణ... వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షులు, కార్యదర్శి, ఉపాద్యక్షులు, ప్రధాన సలహాదారులు, మిత్రులతో కలిసి సివిఆర్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలో అధ్యక్షుల వారి స్వగృహంలో సివిఆర్ విలేకరి అనిల్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి సభ్యులు సిద్దలింగప్ప, గిడ్డతిప్పేస్వామి, అజయ్‌టైలర్ రఘు,

సివిఆర్ కాలెండర్ ఆవిష్కరిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు ఇతర సభ్యులు...

నిక్కర్ హనుమంతు, మేస్త్రీ హనుమంతు, మిత్రులు ఉపాద్యాయులు కరియప్ప, చిరుద్యోగి త్యాగరాజు, విశ్రాంత ఉద్యోగి గొల్ల గోపాల్, చిరు వ్యాపారి గాజుల బీమరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుకు హాజరైన మాజీ మంత్రి...

ఇఫ్తార్ విందును ముస్లీం సోదరులకు అందిస్తున్న మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, మార్చి 24 ప్రభాతవార్త:

పట్టణంలోని 24వ వార్డులో కౌన్సిలర్ మన్సూర్‌బాషా ముస్లీంలకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు హాజరైయారు. ఈ సందర్భంగా ముస్లీంలు ఉపవాసదీక్షను విరమింపచేసి ఇఫ్తాను అందించారు. ఈ సందర్భంగా 24వార్డులో 30ముస్లీం కుటుంబాలు వైసీపీ నుండి తెలుగుదేశంలో చేరారు. అనంతరం కాలవ శ్రీనివాసులు టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ

మృతికి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి కాలవ

మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కడ్డిపుడి మాబూ, పట్టణ కమిటి కార్యదర్శి ఇనాయిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు హుసేనపీరా మృతికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి కాలవ... రాయదుర్గం పట్టణంలోని శాంతినగర్‌లో ప్రముఖ వైద్యులు, రిటైర్డ్ మిల్ట్రిడాక్టర్ హుసేనపీరా ఆదివారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతికి మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు హాజరై ఇద్గామైదానంలో నివాళులు అర్పించారు. హుసేన్‌పీరా వైద్యులు ఐక్రీమ్ డాక్టర్‌గా పేరు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ టంకాశాల హనుమంతు, డాక్టర్ చెన్నవీర పాల్గొన్నారు.

నివాళులర్పించిన బండి క్రిష్టప్ప....

రాయదుర్గం, మార్చి 24 ప్రభాతవార్త:

నివాళులు అర్పిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షుడు బండి కిష్టప్ప.

పట్టణంలోని చర్చిఏరియాకు చెందిన మేస్త్రీ గొల్ల వేమన్న(45)అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. ఆదివారం ఉదయం మరణ వార్త సమాచారం అందుకున్న రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, ఆ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, మిత్రుడు చిరు వ్యాపారి గాజుల బీమరాజులతో కలిసి మృతుడి స్వగృహం చేరుకున్నారు. ఈ నేపథ్యంలో వారు మృతుడి బౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను కలుసుకొని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన తెలిపారు.

ఎంపి అభ్యర్థి బికే పార్థసారథిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్‌కె.మల్లికార్జున

పార్థసారథిని సన్మానిస్తున్న కురుబ సంఘం నాయకులు...

కణేకల్లు, మార్చి 24 ప్రభాతవార్త:

తెదేపా సీనియర్ నాయకుడు బికే.పార్థసారథికి ఎంపి టికెట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కేటాయించడంతో కణేకల్లు తెదేపా సీనియర్ నాయకుడు కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హనకనహాళ్ ఎస్‌కె.మల్లికార్జున అనంతపురం నందఉు బికే.పార్థసారథి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌కె.మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలోనే బీసీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీనే అన్నారు. బీసీ కులాలను రాజకీయల వైపు నడిపించిందే స్వర్గీయ తారక రామారావు అన్నారు. నేడు చంద్రబాబు హయాంలో కూడా తెలుగుదేశం పార్టీలో బీసీలకు పెద్దపీట వేశారన్నారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతాపార్టీ కూటమి వలనే కొందరు కొన్ని స్థానాలను వదులుకోవాల్సి వచ్చిందన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అందరూ 2024లో కూటమి విజయానికి ప్రతి ఒక్కరు సైనికులుగా పని చేయాల్సి ఉందన్నారు. కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హోదాలోనే కాక కణేకల్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుగా పనిచేసే ఎంపిపిగాను, మార్కెట్‌యార్డు ఛైర్మెన్‌గాను సేవలందించి సీనియర్ ఎస్‌కే.మల్లికార్జున నాయకుడుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకటేష్, యువరాజ్, నితీష్, కణేకల్లు, సొల్లాపురం కే.నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మూకుమ్మడిగా గ్రామ వాలంటీర్లు రాజీనామా

బొమ్మనహాళ్, మార్చి 24 ప్రభాతవార్త:

మండల పరిధిలోని దర్గాహోన్నూరు గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న హోన్నూరు-01, హోన్నూరు-02 రెండు గ్రామాల సచివాలయ పరిధిలో పనిచేస్తున్న 33మంది గ్రామ వాలంటీర్లు ఆదివారం రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని సర్పంచ్ శకుంతల రామాంజినేయులుకు నరగామ వాలంటీర్లు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తాము వ్యక్తిగత కారణవాల వల్ల రాజీనామాలు చేస్తున్నామని దయచేసి మా రాజీనామాలను అమోదించాల్సిందిగా వారు ఎంపిడిఓ విజమయ్యతో మనివి చేసుకున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ప్రభాతవార్త చరవాణిలో ఎంపిడిఓ విజయమ్మను వివరణ కోరగా ఇంతవరకు నాకు ఎలాంటి సమాచారం అందలేదని, కార్యాలయం పనిమీద నేను విజయవాడలో ఉన్నానని, ఈ విషయంపై విచారణచేసి విషయాలను వెల్లడిస్తామని ఆమె తెలిపారు.

సర్పంచుకు రాజీనామా పత్రం అందిస్తున్న వాలంటీర్లు

రాజేశ్వరీ మృతికి నివాళులు అర్పించిన వైకాపా శ్రేణులు...

పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎంపి అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి

రాయదుర్గం రూరల్, మార్చి 24 ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆవులదట్ల గ్రామానికి చెందిన వైసీపీ కుటుంబ సభ్యురాలు రాజేశ్వరీ ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా వైసీపీ ఎంపి అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారాయణ, రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డిలు ఆ గ్రామానికి చేరుకొని రాజేశ్వరీ పార్థివదేహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఆమె ఆత్మకు ఆదేవుడు శాంతి ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి వై.రాంపురంలో ఎర్రితాతస్వామి బ్రహ్మోత్సవాలు

- 27న సాయంత్రం స్వామి బ్రహ్మ రథోత్సవం, 28 పరుష

ఉరవకొండ, మార్చి 24 ప్రభాతవార్త

వై.రాంపురం గ్రామంలోని ఎర్రితాతస్వామి ఆలయం, ఎర్రితాతస్వామి మూలవిరాట్ (ఫైల్‌ఫోటో)

మండల పరిధిలోని వై.రాంపురం గ్రామంలో వెలసిన ఎర్రితాతస్వామి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ శుభకృత్‌నామ సంవత్సరం పాల్గుణ మాసం బహుళ పాడ్యమి ఈనెల 26వ తేదీ మంగళవారం నుండి బహుళ తదియ 28వ తేదీ గురువారం వరకు జరుగుతాయని ఆలయ ధర్మకర్త పయ్యావుల శ్రీనివాసులు, గ్రామ ప్రజలు తెలిపారు. 26న ఉదయం 7 గంటలకు మహాగణపతి పూజ, ఎర్రితాతస్వామి వారి మూలవిరాట్ మహన్యా రుద్రాభిషేకం, అన్నదానం, రాత్రి 7 గంటల నుండి మహామంగళహారతి, అన్నదానం జరుగనుంది. 27వ తేదీన బుధవారం సాయంత్రం 4.30 గంటల నుండి ఎర్రితాతస్వామి మహారథోత్సవం జరుగనుంది. 28న గురువారం సుప్రభాతసేవ, పునఃపూజా కార్యక్రమాలు, పరుష, మహాప్రసాదం కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

రైతు బాంధవుడు జితేంద్రకే టిడిపి టికెట్ కేటాయించాలి - యాదవ సంఘం నేతలు

గుత్తి, మార్చి 24 ప్రభాతవార్త

యాదవ సంఘం నేతలు మాట్లాడుతున్న దృశ్యం

నియోజకవర్గంలో ప్రధాన చెరువులకు నీరు అందించిన రైతు బాంధవుడు జితేంద్రగౌడ్‌కు తేదేపా టికెట్ కేటాయించా లని యాదవసంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సితార ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం యాదవ సంఘం ఆధ్వ ర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ శ్రీనివాసయాదవ్, మాజీ సర్పంచు లక్ష్మీనారాయణమ్మ, మాజీ ఎంపిటిసి వెంకటనారాయణ, పెద్దన్న, తదితరులు మాట్లాడుతూ గుత్తి, వైటిచెరువు, పాతకొత్తచెరువులకు హంద్రీనీవా జలాలు కేటాయించిన ఘనత, నియోజకవర్గంలో 12 చెరువులకు నీరు కేటాయించిన ఘనత గౌడ్‌కే దక్కుతుందన్నారు. పోలీసుల అండతో పెట్రేగిని వైకాపా పార్టీకి ఎదురొడ్డి సర్పంచుల ఎన్నికల్లో సైతం అభ్యర్థులను నిలబెట్టించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. మూడు తరాలుగా రాజకీయాల్లో కొనసాగుతూ బలహీనవర్గాలకు అండగా నిలుస్తున్న గౌడ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ఈ దఫా టికెట్ ఆయనకే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. స్థానికేతరులకు టికెట్ కేటాయించరాదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

గుత్తి, మార్చి 24 ప్రభాతవార్త

నూతన కార్యవర్గం ఎంపికైన దృశ్యం

గుత్తి మండల ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ నూతన మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక కోట లోని శ్రీరేణుకాయల్ల మ్మతల్లి దేవస్థానంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఏపి రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కమిటీ గౌరవాధ్యక్షులుగా శ్రీధర్ అలియాస్ బాచి, అధ్యక్షునిగా దాదాఖలందర్, ప్రధాన కార్యదర్శిగా సుబ్బరాయుడు అలియాస్ బాబును ఎన్నుకున్నారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా వీరభద్ర, కోశాధికారిగా రామాంజినేయులు, సహాయ కార్యదర్శిగా మధు, సభ్యులుగా లక్ష్మిదేవి, నాగేంద్రలను ఎన్నుకున్నారు. ప్రజల హక్కుల పరిరక్షణకు తాము పోరాడుతామని నూతన కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో తోట నాగరాజు, గద్దల నాగభూషణం, కొండయ్య, శంకర్‌రెడ్డి, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి మృతికి సంతాపం

పుట్టపర్తి రూరల్ మార్చి 24 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా ఐసిడిఎస్ లో పలు విభాగాలలో పనిచేస్తూ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన గీతాంజలి మృతికి పలువురు అధికారులు ఆదివారం సంతాపం తెలిపారు.పుట్టపర్తి మండల పరిధిలోని ఎనుములపల్లి గ్రామానికి చెందిన గీతాంజలి గతంలో పుట్టపర్తి ఐసిడిఎస్ సూపర్వైజర్‌గా అనంతరం సిడిపిఓగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఉరవకొండ ఏసిడిపిఓగా పనిచేస్తు అనారోగ్యం కారణంగా నేడు మృతి చెందిందని ఆమె మృతికి అనంతపురం ఐసిడిఎస్ పిడి బిఎన్ శ్రీదేవి,శ్రీసత్యసాయి జిల్లా పిడి లక్ష్మికుమారి,కళ్యాణదుర్గం సిడిపిఓ లక్ష్మి,సత్యసాయి జిల్లా సూపర్వైజర్లు కొండసాని రజిత,సుజాత,ఆమె మృతికి సంతాపం తెలిపారు.ఆకస్మిక మరణం తమను దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆమె లేని లోటు పూడ్చలేనిదని ఐసిడిఎస్ అనంతపురం పిడి అన్నారు.ఒకవైపు విధినిర్వహణలో ఆమె ఎంతో చురుగ్గా పనిచేస్తూ వచ్చారని ఆమె గర్తుచేశారు.శాఖలో ప్రతి ఒక్కరితోనూ ఆమె మంచి అనుబంధం కలిగి ఉన్నారని ఆమె తమ నుంచి దూరం కాండం జీర్ణించుకోలేకపోతున్నామని వారు తెలిపారు.ఆమె మృతికి సంతాపం తెలిపారు.

03ATP24_03ATP24.qxd 24-03-2024 PM 11:19 Page 1

పల్లె పల్లెలో పల్లెకు జైకొడుతున్న జనం

పల్లెపై పూలవర్షం కురిపిస్తున్న ప్రజలు

టిడిపిలోకి చేరిన వారితో పల్లె

ఓబుళదేవరచెరువు, మార్చి 24, ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏ నోట విన్నా జనం పల్లెకు జై కొడుతూ టిడిపి పార్టీలోకి చేరుతున్నారు. గత ఎన్నికల ఫలితాలు తిరగరాసేలా 2024 ఎన్నికల ఫలితాలు ఉంటాయని టిడిపి నాయకులు ఘంటా పథంగా చెబుతున్నారు. వీరి అంచనాలను నిజం చేస్తూ మండల వ్యాప్తంగా యువత, బలహీన వర్గాలు టిడిపి గూటికి చేరుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ అంచనాలు నిజం చేస్తూ ఆదివారం ఇనగళూరు పంచాయితీ గొల్లపల్లి, సున్నంపల్లి పంచాయితీ పెద్దగుట్లపల్లి, అల్లాపల్లి పంచాయితీ దాదిరెడ్డిపల్లిలో దాదాపు 100 కుటుంబాలకు పైగా పల్లెకు జై కొడుతూ టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి.

జగన్ ఇస్తున్న పథకాలను కొనసాగిస్తామని, వీటికి అధనంగా సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని ఆ పార్టీ నాయకులు ప్రజల్లో తీసుకువెళుతున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి క్యాడర్‌లో నూతనోత్సాహం నెలకొందని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యర్థి పార్టీల్లో గుబులు రేపుతూ తెలుగుదేశం పార్టీ రాకెట్ వేగంతో ముందుకు దూసుకుపోతున్నట్లు సర్వత్రా చర్చ సాగుతోంది.

తేదేపాతోనే రాష్ట్రాభివృద్ధి - జె.సి అశ్మిత్‌రెడ్డి

ప్రజల యోగక్షేమాలను తెలుసుకుంటున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, మార్చి 24 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పోరాట కాలనీలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటా తిరుగుతూ ప్రజల యోగక్షేమాలు, వారి సమస్యలు తెలుసుకున్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టనున్న మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు, ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహాశక్తి పథకం కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క మహిళకు 1500 రూపాయలు, రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3 వేల రూపాయలు అందచేయడం జరుగుతుందన్నారు. కానున్న ఎన్నికల్లో తేదేపా ను గెలిపించాలని ఆయన ప్రజల ను కోరారు. ఈ కార్యక్రమం లో తేదేపా కౌన్సిలర్లు, కార్యకర్తలు, జనసేన నాయకులు, జె.సి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

'పది'లో పదనిసలు..!

యాడికి(తాడివత్రి),మార్చి24, ప్రభాతవార్తః యాడికి మండల కేంద్రంలోని నాలుగు పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో చోటు చేసుకుంటున్న పదనిసలు చర్చనీయాంశంగా మారాయి. వాగ్దేవి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో స్వతహాగా నిక్కచ్చిగా పనిచేసే ఓ ప్రధానోపాధ్యాయురాలు ఈ పదో తరగతి పరీక్షలను కూడా అంతే నిక్కచ్చిగా నిర్వహిస్తున్నారు. దీంతో ఈ విషయం కొందరు ప్రయివేటు పాఠశాలల నిర్వహకులకు, తల్లిదండ్రులకు మింగుడు పడటం లేదు. ఇక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ, బీ కేంద్రాల్లో గతంలో అనుతీర్ణులైన విద్యార్థులు పరీక్షలు రాస్తుండటంతో ఇక్కడి పర్యవేక్షకులు తమ కారిన్యతను వదిలేసి పరీక్షల నిర్వహణను సులభతరం చేశారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇక ప్యారడైజ్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో పరీక్షల తీరు మరింత చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ పరీక్ష రాస్తున్న ఓ విద్యార్థి తల్లిదండ్రులిద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే కావడంతో ఆ విద్యార్థి కోసం ఇక్కడి పర్యవేక్షకులపై తీవ్ర ఒత్తిడి రావడం, ఆ విద్యార్థి తండ్రి మితిమీరి జోక్యం చేసుకోవడం పలు విమర్శలకు దారి తీసింది. ఈ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులు నిక్కచ్చిగా వ్యవహరి స్తుండటం కూడా చర్చనీయాంశంగా మారింది. వీరిలో ఒకరు పాఠశాలకు వెళ్లడం భారంగా భావించి పరీక్ష విధులు వేయించుకున్నారని, ఉపాధ్యా యురాలైన తన భార్యను మరో పాఠశాలకు తీసుకొని వెళ్లి తీసుకొని రావడం ఇబ్బందని ఆమెను కూడా పరీక్ష విధులకు వేయించుకున్నారని, నిక్కచ్చిగా వ్యవహరించే తన స్నేహితునికి కూడా పరీక్షల విధులు వేయించడంలో ఈ ఉపాధ్యా యుడే కీలక పాత్ర పోషించాడనే వాదనలు వినిపిస్తున్నాయి. నాడు ..నేడు పనులు జరిగే పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పరీక్షల నిర్వ హణ బా ధ్యతలు అప్పగించవద్దని విద్యాశాఖ ఉన్నతాధికారులు మౌఖికంగా ఆదేశించి నా నాడు ..నేడు పనులు జరుగుతున్న పాఠశాలలకు చెందిన వీరికి ఎందు కు పరీక్షల విధులు అప్పగించారని పలువురు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు కోల్పోయిన కుటుంబానికి సత్యన్న సేన ఆర్థిక సహాయం

బాధితుడికి ఆర్థిక సహాయం అందజేస్తున్న సత్యన్న సేవ సభ్యులు

తనకల్లు, మార్చి 24, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఉబిచెర్ల గ్రామానికి చెందిన డి.రెడ్డెప్ప కుటుంబం తమ కుమార్తె వివాహానికి వెళ్ళగా ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండెర్ ప్రమాదవశాత్తు పేలి ఇల్లు నేల మట్టం కావడంతో పాటు చాలా వరకు నష్టం వాటిల్లడంతో ఇల్లులేక రోడ్డున పడ్డారు. ఈ సంఘటనను సత్యన్న సేవా సభ్యులు సద్దగుట్ల విశ్వనాథ,బాగేపల్లి అశోక్, ద్వారకనాథ్, జయచంద్ర, గోవిందు, నవీన్‌ల దృష్టికి తీసుకుపోవడంతో వారు వెంటనే స్పందించి బాధితుడు డి.రెడ్డెప్ప కుటుంబం తాత్కాలికంగా ఇల్లు నిర్మించుకోవడానికి ఒక లోడ్ సిమెంట్ బ్రిక్స్‌ను సత్యన్న సేన కొక్కంటి క్రాస్ సభ్యులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యన్న సేన సభ్యులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చిన పల్లె

వైసిపి నాయకుడ్ని పరామర్శిస్తున్న పల్లె

ఓబుళదేవరచెరువు, మార్చి 24, ప్రభాతవార్త : మెరుగైన వైద్య సేవలు అందించాలని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అనంతపురం సనరే హాస్పిటల్ వైద్యులను కోరారు. ఓడీచెరువు మండలం ఎద్దులవారిపల్లికి చెందిన ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంగాద్రి కుమార్తె భాగ్యశ్రీని ఆదివారం అసుపత్రికి వెళ్లి పల్లె పరామర్శించారు. అండగా ఉంటానని అధైర్యపడవద్దని గంగాద్రిని ఓదార్చారు.

వైసిపి సీనియర్ నాయకుడ్ని పరామర్శించిన పల్లె : మండలంలోని మలకవారిపల్లి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు శివారెడ్డిని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పరామర్శించారు. శివారెడ్డి కాలు సంబంధిత నొప్పుల కారణంగా సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పలుకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆక్షాంక్షించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. పల్లె వెంట జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్, పత్తి చంద్రశేఖర్, టిడిపి నాయకుడు గొల్లపల్లి లక్ష్మినారాయణరెడ్డి ఉన్నారు.

ఇరుసు, రాతిగుండు పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు ప్రదానం

ఇరుసు ఎత్తుతున్న దృశ్యం

రాతిగుండు ఎత్తుతున్న దృశ్యం

పోటీలను తిలకిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

యాడికి, మార్చి 24 ప్రభాతవార్త

యాడికి శ్రీలక్ష్మీ చెన్నకేశ వ స్వామి బ్రహ్మోత్స వాల సంద ర్భంగా ఆదివారం నిర్వ హించి న రాతిగుండు, ఇరుసు పోటీ ల్లో గెలుపొందిన విజేతల కు నిర్వాహకులు నగదు బహు మతులు అందచేశారు. ఇరుసు పోటీల్లో మొదటి బహుమతి కొండపల్లి శివరా జుకు 10 వేల రూపాయలను దాత వార్డుమెంబర్ గుంత తిరుపతి, ఎంపి టిసి గుంత రామాంజినమ్మ అందచేశారు. రెండవ బహుమతి వంకరాజు కాలువ సురేష్ కు 5 వేలను దాత 3వవార్డు మెంబర్ మేకల రామచంద్ర, మూడవ బహు మతి గుంతకల్లు వీరేష్‌కు 3 వేల రూపాయ లను దాత 15వవార్డు మెంబర్ గజ్జి బాల పెద్దయ్య అందచేశారు. రాతి గుండు పోటీ ల్లో మొదటి బహుమతి ఉలిందా కొండామ నోహర్‌కు 10 వేల రూపాయలను దాత స్టాంపుల సూరి, రెండవ బహుమతి లాల్‌బా షకు 5 వేలను దాత పటాన్ ఫరూక్, మూడవ బహుమతి గోశానుపల్లి వీరేష్‌కు 3 వేలను దాత మలపాటి సతీష్‌నాయుడు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్ర మోహన్, ఆలయ ధర్మకర్త బొంబాయి రామిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, క్రీడాకారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లికి బోనాలు

.పెద్దమ్మతల్లికి పూజలు నిర్వహించిన దృశ్యం

యల్లనూరు, మార్చి 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పాతపేట పెద్దమ్మతల్లికి కోన ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం బోనాలు సమర్పించారు. అలాగే అమ్మవారికి గండదీపం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిచ్చి అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించి తమ ఎలుకలను చెల్లించుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయం ప్రాంతం కిక్కిరిసిపోయింది.

ఆలయం వద్ద భక్తులు

వివాహ రిసెప్షన్‌కు హాజరైన సాయిప్రతాప్‌రెడ్డి

వధూవరులతో సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, మార్చి 24 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లికాలనీకి చెందిన వైసిపి నాయకుడు ఉప్పర శివ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు ఆదివారం యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ఆయనతో పాటు పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

50 కుటుంబాలు వైసిపిలో చేరిక

వైసిపిలో చేరిన వారిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిరూరల్, మార్చి 24 ప్రభాతవార్త

మండలంలోని రావివెంక టాంపల్లికి చెందిన 30 కుటుం బాలు, టి.తిమ్మా పురంకు చెం దిన 20 కుటుంబాల వారు టిడిపి వీడి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో ఆదివారం వైసిపిలో చేరారు.

ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కం డువా వేసి సాదరంగా ఆహ్వా నించారు. ఇందులో భాగంగా తిమ్మాపురం గ్రామంలో ఇంద్రారెడ్డి, కేశవరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంకటకృ ష్ణారెడ్డి, తిరుపాల్‌రెడ్డి, మహబూబ్‌బాష, బాబావలి, కిరణ్, నాగార్జున, రంగనాయకులతో పాటు పలు కుటుంబాల వారు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి, తాడిపత్రి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతు న్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై వైసిపిలో చేరినట్లు వారు తెలిపారు.

సిపిఐ నాయకుడు అకస్మిక మృతి

నివాళులు అర్పిస్తున్న మండల నాయకులు

పుట్లూరు,

మార్చి 24 ప్రభాతవార్త

మండల సిపిఐ నాయకుడు ఎ.పెద్ద కొండయ్య ఆదివారం ఆకస్మి కంగా మృతి చెందారు. పెద్దకొం డ య్య మృతి పార్టీకి తీరనిలోటని ఆయన మృతి భాధాకరమని ఆయన ఆత్మకు శాంతికలగాలని కోరుతూ ఆయ న కుటుం బానికి ప్రగాఢ సాను భూతి తెలుపుతూ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా వుంటామని మండల సిపిఐ సమితి పేర్కొంది. ఈ సందర్భంగా పలువురు సిపిఐ నా యకులు పెద్దకొండయ్య భౌతికదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పి ంచారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య, సిపిఐ తాడిపత్రి పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు రాజు, డిహెచ్‌పిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, పెద్దన్న, శాఖ కార్యదర్శి ఓబుళపతి, శివ, దావీద్, బాలకొండయ్య, సూరి, వీర, నాగరాజు, తదితరులు వున్నారు.

పెయింటర్ కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్,

మార్చి 24 ప్రభాతవార్త

పట్టణానికి చెందిన పెయింటర్ గుర్రప్ప అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. దీంతో తాడిపత్రి భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో గుర్రప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. భవిష్యత్తులో ఆయన పిల్లల ఉన్నత చదువులకై మరింత సహకారం అందిస్తామని వారు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రాష్ట్ర కార్పెంటర్ అసోసి యేషన్ గౌరవాధ్యక్షులు నబీరసూల్, తాడిపత్రి కార్పెంటర్ అసోసియే ఎషన్ మాజీ అధ్యక్షులు సిఎం పీర, వీర ఆచారి, నారాయణ స్వామి (బేల్దారి మేస్త్రి), పుల్లయ్య (ఎలక్ట్రీషన్), పెయింటర్ అసోసియేషన్ సభ్యులు, పెయి ంటర్ బాష, రామనాయుడు, నారాయణస్వామి, బాలరాజు, దస్తగిరి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,SHEIK AFREEN KOUSAR (OLD NAME) W/O MASOOD ABUZAR ,H.NO-3-10-100-1,MUKKADIPET, HINDUPUR,S.S-DT,A.P.CHANGING MY NAME FROM SHEIK AFREEN KOUSAR (OLD NAME) TO **SHAIK AFREEN KOUSAR** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **SHAIK AFREEN KOUSAR** (NEW NAME) FOR ALL PURPOSES.

CHANGE OF NAME

I,KOVURU SURYAMMA (OLD NAME) W/O KOVURU KANJAKSHI REDDY,H.NO-3-1203,TAPOVANAM, RAJIV COLONY, ANANTAPUR-DT, A.P CHANGING MY NAME FROM KOVURU SURYAMMA (OLD NAME) TO **KOVURU SURYA DEVI** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **KOVURU SURYA DEVI** (NEW NAME) FOR ALL PURPOSES.

CHANGE OF NAME

I, PATHAN AMJAN W/o Jafar Sadik Vali Pathan (Old Name) Resident of 16-46-15, Kutagulla, Kadiri (M), Sri Sathya Sai Dist. A.P. 515 591. I have changed my Husband Name as **PATNAM JAFFAR SADAAK VALI** (New Name) This is for kind information of all concerned.

మృతి చెందిన వ్యక్తి బతికున్నాడని సిఐ ప్రక్కదారి పట్టించారు

దామోదర్‌నాయుడు మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

అర్బన్ పోలీస్ స్టేషన్‌లోకి చొచ్చుకెళ్ళేందుకు ప్రయత్నిస్తున్న ఆందోళన కారులు

(మొదటి పేజీ తరువాయి) కొండారెడ్డి వచ్చి తమకు సమాధానం చెప్పాలని డిమాండ్‌చేస్తూ ఒకానొక దశలో మహిళలు, పురుషులు అర్బన్ పోలీస్ స్టేషన్‌లోకి చొచ్చుకెళ్ళే ప్రయత్నం చేశారు. దీంతో పుట్టపర్తి అర్బన్, రూరల్, బుక్కపట్నం, పోలీసులతో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు అక్కడకు చేరుకొని ఆందోళన కారులు స్టేషన్‌లోకి వెళ్ళకుండా అడ్డగించారు. గత ఆరు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుడి భార్య మరణించగా, అప్పుడు తండ్రి కూడా మరణించడంతో వారి పిల్లలు అనాధలుగా మారారని ఆందోళన కారులు ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టపర్తి రూరల్ సిఐ రామయ్య ఆందోళన కారులతో చర్చించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

దీంతో డిఎస్‌పి వాసుదేవ్ అక్కడకు చేరుకొని ఆందోళన కారులను సముదాయించారు. ఇంతలో అక్కడకు చేరుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి డిఎస్‌పితో మాట్లాడుతూ, అనుకోకుండా ప్రమాదం జరిగిందని, ఈ ఘటనకు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకో వాలని కోరారు. డిఎస్‌పి మాట్లాడుతూ, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, పోలీస్ స్టేషన్‌ఎదుట మృతదేహాన్ని ఉంచి ఆందోళనకు దిగడం సరైందికా దన్నారు. ఆందోళన కారులు మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు అక్కడి నుండి కదిలేది లేదని పట్టుబడడంతో జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ఫోన్ ద్వారా సంభాషించారు. ఎస్‌పి మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో మాట్లాడుతూ, తొలుత మృతదేహాన్ని అక్కడి నుండి తీసుకెళ్ళి అ ంత్యక్రియలు నిర్వహించాలని, అనంతరం సమావేశం ఏర్పాటు చేసుకొని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్చిద్దామని సర్దిచెప్పారు.

27 నుండి శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు

శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి

యల్లనూరు,

మార్చి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 27 వతేదీ నుండి ఘనంగా ప్రారం భం కానున్నాయి. ఇం దులో భాగంగా ఈ నెల 27వ తేదీ బుధవారం అంకు రార్పణ, ధ్వజారోహణం కార్యక్రమాలను నిర్వహించనున్నారు. 28న స్వామివారు సింహవాహనంపై విహరించనున్నారు. 29న శేషవాహనము, 30న హనుమంతవాహనము, 31న గరుడ వాహనం, ఏప్రిల్ 1న ఉదయంశ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకట రమణ స్వామి కళ్యాణం, రాత్రి స్వామివారు గజవాహనంపై దర్శనమివ్వ నున్నారు. 2న రథోత్సవం, 3న అశ్వవాహనం, 4న పూర్ణా హుతి, ఉదయం వసంతోత్సవము, రాత్రి హంసవాహనం, 5వతేదీ ఏకాంతోత్సవంతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు ఆలయ ఇఒ సాకేతపురం శోభ తెలిపారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, మార్చి 24 ప్రభాతవార్త

ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ఉపవాదీక్షలు నిర్వహిస్తున్న ముస్లింసోదరులకు ఆదివారం ఉమ్మడి గురుప్రసాద్ సేవాట్రస్ట్ చైర్మన్ ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి ఇఫ్తార్‌విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా వుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

04ATP24_04ATP24.qxd 24-03-2024 PM 11:07 Page 1

విజయమే లక్ష్యంగా ముందుకెళ్దాం.. అభివృద్ధికి బాటలు వేద్దాం

- కార్యకర్తల సమావేశంలో గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పామిడి, మార్చి 24 ప్రభాతవార్త

రాబోవు ఎన్నికల్లో వైసీపీ విజయమే లక్ష్యంగా ముందుకెళ్తూ అభివృద్ధికి బాటలు వేద్దామని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆపార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయం నందు ఆదివారం పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వై.వెంకట్రామిరెడ్డి మట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దటమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఈక్రమంలో రాష్ట్రా భివృద్ధి ప్రజాసంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ అనేక పథకాలను అమలు చేస్తూనే అన్నివర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తు న్నారని ఫలితంగా ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. కుటిల రాజకీయాలతో ఎన్నిపార్టీలు జత కట్టినప్పటికీ రాబోవు ఎన్నికల్లో వైసీపీ విజయం తద్యం అని జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావా న్ని వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ వందశాతం నెరవేర్చామని నియోజకవర్గాన్ని ప్రత్యేకించి పామిడి పట్టణాన్ని అభివృద్ధి చేశామని అంద వల్ల జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ మరోసారి వైసీపీని ఆదరించి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమం త్రిగా నన్ను (వై.వెంకట్రామి రెడ్డి) గుంతకల్లు ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించాలని శ్రేణులకు ఉద్బోధించారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బెల్లాల రమణారెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ ఎన్నారై కుమార్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, నాయకులు సునీల్‌రెడ్డి, ఎం.హెచ్.అనీల్ కుమార్‌రెడ్డి, పార్థేశ్వర్‌రెడ్డి, సల్లుబాయ్, రామచంద్ర, రజాక్, అబూసాలెహా, మునగల రంగనాయకులు, శివారెడ్డి, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

వికె వెంకటరామిరెడ్డి గొప్ప పోరాట యోధులు - సిపిఐ రంగయ్య

యాడికి, మార్చి 24 ప్రభాతవార్త

వికె వెంకటరామిరెడ్డి గొప్ప పోరాట యోధులని సిపిఐ తాడిపత్రి నియోజకవర్గం నాయకులు రంగయ్య పేర్కొన్నారు. మండలంలోని వేముల పాడులో వికె ప్రదీప్‌కుమార్ స్వగృహంలో ఆదివారం వికె వెంకటరామిరెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పేదల పక్షపాతి, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పోరాడిన యోధుడన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా స్పందించే గుణం వికె వెంకట రామిరెడ్డిది అన్నారు. పోలీసులతోను ఉన్నతాధికారులతో ధైర్యంగా మాట్లాడి పేదలకు న్యాయం చేసిన సందర్భాలు అనేకం వున్నాయని జిల్లా కమ్యూనిస్టు పార్టీ మాజీ ఉపాధ్యక్షులు నీలూరు లక్ష్మయ్య అన్నారు. విషయ పరిజ్ఞానంతో జ్ఞానవంతుడని సమాజ శ్రేయస్సు కోసం తుది శ్వాస వరకు జీవితాన్ని అంకితం చేసిన మహోనీయుడు వికె వెంకట రామిరెడ్డి కొనియాడారు. అనంతరం వికె వెంకటరామిరెడ్డి అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు మండల రైతు సంఘం నాయకుడు వెంకట రాముడు, జూటూరు మహమ్మద్‌రఫీ, అబ్బుల్‌రజా క్, సిపిఐ నాయకులు గరిడి శివన్న, పాండు, మాబు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

వికె వెంకటరామిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

సత్యసాయిబాబా మందిరానికి భూమి పూజ

పుట్టపర్తి రూరల్ మార్చి 24 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో గోవాలోని కుర్మాలీలో సత్యసాయి బాబా నూతన మందిరానికి ఘనంగా శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సత్యసాయి సెంట్రల్ ట్రస్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ పాల్గొని,సేవా సంస్థల దేశాధ్యక్షుడు నిమీష్ పాండ్యా తో కలిసి శంకుస్థాపన చేశారు.మంగూషి ఆలయంలో పూజల నిర్వహించి, వేదమంత్ర పఠనం మధ్య ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ బాబావారు మానవాళికి అందించిన సేవలను విశ్వవ్యాప్తం చేయ్యడమే లక్ష్యంగా ట్రస్ట్ పనిచేస్తోందన్నారు. ఈ సవా కార్యక్రమాలలో యువత పెద్దసంఖ్యలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం పుట్టపర్తి నుండి తీసుకెళ్లిన చిత్రావతి నదీజలాన్ని సేవా కేంద్రం నిర్మించే కారాంబోలిమ్ నదిలో కలిపి,సేవా సంస్థల ద్వారా సెయింట్ జాన్స్ వృద్ధాశ్రమంలో జరుగుతున్న సేవాకార్యక్రమాలను పరిశీలించి వారిని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో గోవా పార్లమెంట్, రాజ్యసభ సభ్యులు సదానంద్ షెట్ తనవాడే, శ్రీపద్ నాయక్,గోవా సాంస్కృతిక శాఖా మంత్రి గోవింద్ గౌడ్ ,స్థానిక శాసనసభ్యుడు రాజేష్ ఫల్దేశాయి, సేవాదళ్ సభ్యులు, వందలాది మంది సాయిభక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జే రత్నాకర్

సదరాదాగా అలా స్థానికులతో కలిసి టీ తాగిన ఎమ్మెల్యే పయ్యావుల..!!

- బళ్లారిలో వివాహానికి హాజరై కౌకుంట్లకు వెళుతూ కాసేపు అలా

ఉరవకొండ, మార్చి 24 ప్రభాతవార్త

ఒకవైపు వేసవి ఎండలు మండిపోతుండగా మరోవైపు ఎన్నికల వేడితో నిత్యం ఎన్నో రకాల టెక్షన్లు, వ్యూహ ప్రతి వ్యూహాలతో క్షణం తీరికలేకుండా గడిపే ఉరవకొండ ఎమ్మెల్యే, టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ అలా స్థానికులతో కలిసి సరదాగా టీ తాగి ముచ్చటించారు.

ఆదివారం కర్నాటక రాష్ట్రం బళ్లారిలో జరిగిన పలు వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే స్వగ్రామం కౌకుంట్లకు వెళుతూ తిరుగు ప్రయాణంలో మధ్యాన్నం ఉరవకొండ పట్టణ శివారు రాములమ్మ గుడి వద్ద ఒక టీ స్టాల్‌లో స్థానికులు, పార్టీ నాయకులు, కార్య కర్తలతో కలిసి టీ తాగి కాసేపు సరదాగా గడిపారు. ఈ సంద ర్భంగా పలువురు తమ అభిమాన నాయకుడితో సెల్ఫీలు తీసుకున్నారు.

రాములమ్మ గుడివద్ద టీస్టాల్‌లో టీ తాగుతున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

శ్రీ నాగలింగేశ్వరస్వామి రథోత్సవంకు ఏర్పాట్లు పూర్తి

బుక్కరాయసముద్రం మార్చి 24 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని నీలాంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ నాగలింగేశ్వరస్వామి రథోత్స వం పాల్గు శుక్ల పౌర్ణమి ఆదివారం రాత్రి 10 గంటల నుండి 1.30 వరకు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తు న్నట్లు దేవాలయం అర్చకులు నాగేంద్ర తెలిపారు ఈ సందర్భంగ వారు మాట్లడుతూ రథోత్స వం సందర్భంగ .ఇందులో భాగంగా స్వామివారికి గణపతిపూజ,పుణ్యహవాచనం, ప్రాకార సంసోక్షణ,నవగ్రపూజ, మహామం గళహారతి, బలిహారణ, నిర్వహించి అనంతరం రాత్రి 12 గంటలకు శ్రీ స్వామి వారి బ్రహ్మరథోత్స వం జరుగును, 25తేదిన పాడ్యమి సోమవారం రాత్రి 11.50 గంటల నుండి 1.30 గంటలలోపు లంకాదహనం నిర్వహించబడునని తెలిపారు. రథో త్స వం సందర్భంగ స్వామి వారిని ప్రత్యేకంగ వివిదరకాల పుష్పాలతో ప్రత్యేకంగ అలంకరించి దేవాలయంను రంగు, రంగుల విద్యుత్తు దీపాలు ఏర్పాటుచేశారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీ నాగలింగేశ్వరస్వామి

ఉత్సవానికి సిద్ధమైన రథం

రథోత్స వానికి వచ్చే భక్తులకు నాగమణి వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వీరాంజనేయులు విజయం తథ్యం

(మొదటి పేజీ తరువాయి) ప్రశ్న : ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి టికెట్ ఇవ్వకపోవడంపై మీ కామెంట్ ?

జవాబు : రాష్ట్రంలో మళ్లీ వైసిపి ప్రభుత్వం రావాలన్నదే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం. అందులో భాగంగా కులసమీకరణలో భాగంగా ఈసారి మాదిగలకు శింగనమల స్థానం ఇవ్వాలని సిఎం నిర్ణయించుకోవడం జరిగింది. పార్టీ నిర్ణయాన్ని శిరసా వహిస్తాం.

ప్రశ్న : శింగనమల వైసిపి అభ్యర్థి వీరాంజనేయులు మీ మనిషి అని అసమ్మతి వాదులు ప్రశ్నిస్తున్నారు దీనిపై మీ సమాధానం ?

జవాబు : శింగనమల అభ్యర్థి ఎంపికలో నా ప్రమేయం లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయమే ఇది. అభ్యర్థి ఎంపికలో స్థానికుడై వుండాలి, చదువుకున్న వారై వుండాలి, పార్టీ కోసం పనిచేసిన వారై వుండాలి అని మూడు అంశాల ప్రాతిపదికన సర్వే చేసి శింగనమల అభ్యర్థిగా వీరాంజనేయులును ఎంపిక చేశారు. వీరాంజనేయులు ఎంఎ, బిఇడి చదివారు. వీరాంజనేయులు కుటుంబం ఎంతో కష్టపడింది. వైసిపి ప్రతిపక్షంలో వున్నప్పుడు వీరాంజనేయులు తండ్రి 2014-19 కాలంలో బండమీదపల్లి సర్పంచుగా పనిచేశారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఆయనను సింగిల్‌విండో డైరెక్టర్‌ను చేశాం. వీరాంజనేయులు సతీమణి ప్రమీలను రాష్ట్ర నాటక అకాడమిచైర్‌పర్సన్‌గా చేశాం. బండమీదపల్లి సచివాలయం కన్వీనర్‌గా వీరాంజనేయులు పనిచేశారు. ఈ విధంగా పార్టీ కోసం వీరాంజనేయులు కుటుంబం ఎంతో కష్టపడింది. దళితులు, ఇతర వేద వర్గాల స్థితిగతులు తెలిసిన వీరాంజనేయులుకు పార్టీ టికెట్ ఇస్తే నాపై నిందలు వేయడం ఎంత వరకు సబబని సాంబశివారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. టిప్పర్ డ్రైవర్‌గా పనిచేసిన సామాన్యునికి వైసిపి టికెట్ ఇచ్చి గౌరవించిందని ఆయన వివరించారు.

ప్రశ్న : శింగనమల నియోజకవర్గంలో కొందరు నాయకులు అభ్యర్థి ఎంపిక పట్ల అసంతృప్తితో ఉన్నారు, సద్దుమనిగే అవకాశం ఉందా ?

జవాబు : శింగనమల నియోజకవర్గంలో కొంత మంది నాయకులు వ్యక్తిగత కారణాలతో అసమ్మతి చర్యలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ విషయంలో పార్టీ పెద్దలు సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ సమస్య సద్దుమనుగుతుంది. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం రాకూడదు, మళ్లీ సిఎంగా జగన్‌ను చూడాలని సామాన్య ప్రజలతో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆశిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో అసమ్మతి తగ్గుముఖం పడుతుందని పార్టీ పెద్దల మాటలకు అసమ్మతితో అక్కడక్కడ వున్న మండల నాయకులు పార్టీ కోసం పనిచేసేందుకు ముందుకు వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు మధ్య జరుగుతున్నాయి. వాళ్ల మధ్యే యుద్ధం కొనసాగుతోంది. ఎక్కడా అభ్యర్థుల కంటే సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని చూసి ఓట్లు వేసేందుకు ప్రజలు ఇప్పటికే సంసిద్ధులై వున్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి విజయం ఖాయం.

ప్రశ్న : టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీపై మీ అభిప్రాయం ?

జవాబు : గత ఎన్నికల్లో ఓడిపోయిన తరువాత బండారు శ్రావణిశ్రీ ఎక్కడికో వెళ్లిపోయింది. ప్రజల మధ్యన వుండి ప్రజల కోసం పోరాడకుండా ఎక్కడో వెళ్లిన బండారు శ్రావణిశ్రీకి సానుభూతి ఎట్ల వస్తుందని ఆయన ప్రశ్నించారు. పట్టణాల్లో పుట్టి పెరిగిన బండారు శ్రావణిశ్రీకి సామాన్య ప్రజల గురించి ముఖ్యంగా దళితుల గురించి ఏమి తెలుసని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ ఘోరంగా ఓడిపోవడం ఖాయమన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా వుండి ఏమి చేయలేదు. 2014 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చలేకపోయారు. ఇచ్చిన హామీలు నెరవేర్చిన నేతగా జగనన్న ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు. అందుకే రాబోయే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ ఓటమి ఖాయం, వైసిపి అభ్యర్థి వీరాంజనేయులు గెలుపు తథ్యమని ఆలూరు సాంబశివారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

ప్రజలే మా బలం....బలగం..! - నిత్యం ప్రజల్లోనే..!

అభివృద్ధి కార్యక్రమాలకు హారతిస్తున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

మహిళాదరణే మా విజయంలో కీలకమంటున్న పెద్దారెడ్డి

గ్రామ గ్రామానికి..గడప గడపకు తాను సుపరిచితమేనంటున్న కేతిరెడ్డి

మైనారిటీలే మాకు కొండంత అండ అంటున్న పెద్దారెడ్డి

గౌరవమివ్వడంలోనూ..గౌరవం పొందడంలోనూ మేమే ముందుంటామంటున్న ఎమ్మెల్యే..ఎంపీ అభ్యర్థులు



చోటాల ఫిరాయింపులతో చెబిరేది కాదు మా మనోధైర్యమంటున్న పెద్దారెడ్డి

(మొదటి పేజీ తరువాయి) తాడిపత్రి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చినప్పటి నుంచి నేటి వరకు గ్రామాల్లో గడప గడపకు తిరుగుతూ వారికి నిత్యం అందుబాటులో ఉంటున్నాను. గతంలోలాగా నియంతృత్వ వాతావరణంలో కాకుండా ప్రజలు ప్రశాంత జీవనం సాగించేలా పరిస్థితులను మార్చాం. ఎన్నికల వేళ మాత్రమే ప్రజల చెంతకు వెళ్లే తెదేపా అభ్యర్థిపై నా విజయం నల్లేరు మీద నడకేనని చెప్పవచ్చు. మీడియా పులిగా మాత్రమే పేరొందిన మాజీ ఎమ్మెల్యేకు క్షేత్రస్థాయి ప్రజాదరణలో అంతసీను లేదు. వారు కేవలం తాడిపత్రి పట్టణ ఓటర్ల మీదనే ఆశలు పెట్టుకున్నారు. కానీ పట్టణంలోని వ్యాపార, మైనారిటీ వర్గాలతో పాటు మెజారిటీ వర్గాలు మా వైపే ఉన్నాయి. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో జేసీ కుటుంబానికి మరోసారి ఓటమిని రుచి చూపిస్తాం.

ఃగయారామ్‌లతో ఒరిగేదేమీ లేదు..! మా అధినేత స్థానిక నాయకుల ప్రమేయం లేకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడం వల్ల ప్రజలపై వారి ప్రభావం చాలా వరకు తగ్గించారు. ఇది ఒక రకంగా వ్యక్తిగత స్వార్థంతో వలస రాజకీయాలు చేసే చోటా నాయకుల ప్రభావం ప్రజలపై పడకుండా చేసింది. పట్టణంలో ఇటీవల వలసపోయిన వ్యక్తుల్లో నలుగురైదుగురు మాతో లబ్ధిపొంది వారి గొంతెమ్మకోరికలు తీరలేదని వెళ్లిన వారే అనే విషయం నియోజకవర్గ ప్రజలకు తెలియనిది కాదు. ప్రజలకు నేరుగా ప్రభుత్వ పథకాలు అందుతుండటంతో ఓటర్లపై వలస నాయకుల ప్రభావం పెద్దగా ఉండదు. నాయకులు చెబితే ఓట్లు వేసే ఆనవాయితీ క్రమంగా తగ్గుముఖం పడుతోంది. ఓటర్లను పోలింగ్ కేంద్రం వద్దకు తేగలిగే గ్రామ స్థాయి నాయకులు, క్రియాశీలక కార్యకర్తలుంటే చాలు గెలుపు సులభతరమే.

ఃసంక్షేమాభివృద్ధితోనే గెలుపు ధీమా..! నియోజకవర్గంలో రూ.1, 806 కోట్లతో చేపట్టిన సంక్షేమ పథకాలు, రూ.1,547 కోట్లతో చేపట్టి న అభివృద్ధి పనులే మా పనితీరుకు నిదర్శనం. నాలుగేళ్ల పాటు చాగల్లు, ముచ్చుకోట రిజర్వాయర్, యాడికి కాలువ, రాయలచెరువు చెరువులకు సాగునీరు అందించగలిగాం. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు తెలుసుకునేం దుకు నియోజకవర్గ వ్యాప్తంగా మేము చేపట్టిన ప్రజా సంక్షేమ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టిన తీరు నాకు మరోసారి అవకాశం ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉంటారని అనిపించింది. మైనారిటీలకు మా ప్రియతమ నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన 4 శాతం రిజర్వే షన్‌ను తొలగించనున్న భాజపాతో అంటకాగుతున్న తెదేపాకు మైనారిటీల మద్దతుంటుందని మేము అనుకోవడం లేదు. వైసీపీకి కంచుకోటగా ఉన్న పెద్దవడుగూరు, యాడికి మండలాలతో పాటు తాడిపత్రి పట్టణం, పెద్దపప్పూరు, తాడిపత్రి రూరల్ మండలాల్లోనూ మెజారిటీ సాధిస్తాం. సంక్షేమ పథకాల లబ్ధితో జీవన ప్రమాణాలు పెంచు కున్న మహిళలు, వృద్ధులతో పాటు మైనారిటీ వర్గాలు, రైతులు, 1,500 మంది వాలంటీర్ల కుటుంబాలు, 1,144 మంది సచివాలయ ఉద్యోగుల కుటుంబాలు, నియోజకవర్గంలో అంకితభావంతో మా వెంట నడిచే నాయ కులు, జగనన్న సైన్యం మాకు అండగా ఉన్నారు. తాడిపత్రిలో 100 పడకల ఆసుపత్రి, తాడిపత్రిలోని అర్బన్ హెల్త్ సెంటర్, యాడికి, రాయలచెరువు ల్లోని ఆసు పత్రి నూతన భవన నిర్మాణాలు, రూ.2.5 కోట్లతో నిర్మిస్తున్న పప్పూరు, రాయలచెరువుల్లోని దేవాలయాలు 61 గ్రామ పంచాయతీల్లో సచివాలయాల నిర్మాణాలతో గ్రామస్థాయికి తీసుకొచ్చిన ప్రజాపాలన, రైతు భరోసా, విలేజ్ క్లినిక్ వంటి అభివృద్ధి పనులు, 58 నెలల్లో నియోజకవర్గంలోని 653 మందికి రూ. 10 కోట్ల సీఎంఆర్ఎఫ్ అందించగలిగాం. ఇలా చెప్పుకుంటూ పోతే మేము చేపట్టిన సంక్షేమాభివృద్ధి ఫలాలు చాంతాడంత ఉన్నాయి. మేము విజయం సాధించగలమని ధీమాతో చెప్పుకోవడానికి ఇన్ని అంశాలున్నాయి. కానీ తెదేపా నాయకులు మేము ఇన్ని చేయగలిగాం,,ఇన్ని చేయబోతాం అని చెప్పుకోవడానికి ఏమున్నాయని ప్రజలే చర్చించుకు ంటున్నారు. పట్టణంలో మేము చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిని కోర్టులో సవాలు చేసి అడ్డుకుంటూ అభివృద్ధి కంటకునిగా మారుతున్న మాజీ ఎమ్మెల్యే తీరును పట్టణ ప్రజలు గమనిస్తున్నారు.

అసమర్థ పాలనను నమ్మి మోసపోవద్దు ద్విసభ్యకమిటి సభ్యులు..

రాష్ట్ర కార్యదర్శి రామలింగారెడ్డి

బుక్కరాయసముద్రం మార్చి 24 ప్రభాతవార్త

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనను నమ్మి ప్రజలు మోస పోవద్దు అంటూ టిడిపి శింగనమల నియోజకవర్గం ద్విసభ్యకమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు,ముంటిమడుగు కేశవరెడ్డి,రాష్ట్రకార్యదర్శి రామలిం గారెడ్డి అన్నారు. ,ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో రాష్ట్ర ప్రజలకు రాక్షసపా లన నుండి ప్రజలు విముక్తి లబిందిందన్నారు.ఆదివారం బుక్కరాయ సము ద్రం మండల కేంద్రంలో బాబు షూరిటీ భవిష్య త్తుకు గ్యాంటీ కార్య క్రమ ం చేపట్టారు.ఇందులో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి బాబు ప్రవేశపె ట్టిన సూపరు సిక్సి పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ రాష్ట్ర ప్రజలు జగన్‌కు బైబైచెప్పడానికి సిద్దం గా ఉన్నారు.స్వయాన రక్తం పంచుకొని పుట్టిన చెల్లెలు షర్మిల తో మరోసోదరి సునిత జగన్‌రెడ్డి కి ఓటువేయద్దని చెప్పిన మాటలను గుర్తుచే శారు,జగన్ ఐదేళ్ళ పాలనలో రాష్ట్రాన్ని అన్నివిదాల నాశనంచేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబందించి 28 పథకాలు, బీసీవర్గాలకు చెందిన 30 పథ కాలు ,మైనా ర్టీలకు చెందిన 11 పథకాలు రద్దుచేసి రాక్షసాన ందం పొందు తు న్నారు. జగన్‌కు ముగింపు పలికే సమయం ఆసన్నమైయిందన్నారు. ఈ కా ర్యక్రమ ంలో వారితో పాటు టిడిపి మండల కన్వీనరు అశోకుమార్, ప ర్వతనేని శ్రీధరు బాబు, పసుపుల హనుమంతురెడ్డి, ఎస్.నారాయణ స్వా మి, లక్ష్మినా రాయణ, మల్లికార్జునరెడిజింకా శివా, చెరుకూరి నారాయణ స్వా మి, రామ చంద్ర, అవిలి గొండ శివా, దాసి,సన్నా, రంగమ్మ, బాబాఫ కృద్దీన్,తో పాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

వైఎస్సార్‌సిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ యాదవ్

అనంతపురం రూరల్,మార్చి24ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైఎస్సార్‌సిపి మళ్ళీ గెలుపొందితేనే సంక్షేమ పథకాలు కొనసాగి రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని వైఎస్సార్‌సిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కె.ధనుంజయ యాదవ్,వైకాపా నేతలు పేర్కొన్నారు. ఆదివారం అనంత రూరల్ మండలం కొడిమి పంచాయితీలోని పలు కాలనీలో ఇంటింటికి ప్రచా రం నిర్వహించి ప్రభుత్వం అందించిన పథకాలను తెలియజేసి కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలోని బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల బాగోగులు గురించి ఆలోచించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.టిడిపి అధికారంలో ఉన్న సమయంలో రైతులు,ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో ఒకసారి ఆలోచన చేసుకోవాలన్నారు.గతంలో ప్రభుత్వ పథకాలు రావాలంటే ఎంతమందివద్ద పోయేవారే గుర్తు చేసుకోవాలన్నారు. ఆదే వైఎస్ జగన్ సిఎం అయిన తరువాత పార్టీలకు, మతలాలకు,కులలాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని కావున సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మారోమారు ముఖ్యమంత్రి చేసుకుంటేనే పేద ప్రజలు మరింత అభివృద్ధి చెందుతారన్నారు. కావున మీర ంత ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ,ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇద్దరికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,జెసిఎస్ మండల కన్వీనర్ శ్యాంసుం దర్‌శాస్త్రీ, సర్పంచులు సుబ్బిరెడ్డి,అంజినేయులు యాదవ్, ఎంఎ టిసి వెంకటలక్ష్మి,మహిళ నాయకురాలు అంజనదేవి,కొడిమి గ్రామ కన్వీనర్ తాడిమర్రి రామాంజనరెడ్డి,పవన్‌కుమార్,మాజీ సర్పంచ్ ఆదినారా యణ, మండల కన్వీనర్ సుంకన్న,నల్లప్ప,ఆశ్వర్థనారాయణ, పూజారి రామ్మోహన్, సాయిప్రసాద్,తిరుపాల్‌రెడ్డి,రాయల్ సుబ్బు,సుబ్బ రాయుడు, అశోక్ ఆనం దరెడ్డి, రవి,అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు. మండలం ఉప్పరపల్లి పంచాయి తీలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి ప్రభుత్వం అందిం చిన పథకా లను తెలియజేసి కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బాగోగులు గురించి ఆలోచించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో సారి ముఖ్య మంత్రి చేసుకోవాలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.టిడిపి అధికారంలో ఉన్న సమయంలో రైతులు, ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో ఒకసారి ఆలోచన చేసుకోవాలన్నారు.గతంలో ప్రభుత్వ పథకాలు రావాలంటే ఎంతమందివద్ద పోయేవారే గుర్తు చేసు కోవాలన్నారు. ఆదే వైఎస్ జగన్ సిఎం అయిన తరువాత పార్టీలకు, మతలాలకు ,కులలాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని కావున సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మారోమారు ముఖ్య మంత్రి చేసుకుంటేనే పేద ప్రజలు మరింత అభివృద్ధి చెందు తారన్నారు. కావున మీరంత ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ,ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇద్దరికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవిశంకర్,మాజీ ఎంపిటిసి రామస్వామి,వైఎస్ సర్పంచ్ బండి రమాదేవి భాస్కర్,సర్పంచులు కృష్ణారెడ్డి ,రుగుప్రసాద్, మాజీ సర్పంచులు సాకే ఆనంద్,పెద్దిరెడ్డి, పూల కుంట భాస్కర్‌రెడ్డి, చిరంజీవి,గోపాల్,ఆనందప్ప,హరికిష్ణ, కొండారెడ్డి, రామాంజి, అంజి, అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొడిమిలోప్రచారం చేస్తున్న దృశ్యం.